ప్రజాశక్తి

మంగళవారం 11 ఫిబ్రవరి 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

సభా వేదికపై అభివాదం

సభికులు

పిడిఎఫ్ అభ్యర్థి నామినేషన్‌కు ప్రభంజనం

లక్ష్మణరావుకు నీరాజనం

- కెఎస్ నామినేషన్ దాఖలు
- వేలాదిగా తరలి వచ్చిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మిక, ప్రజా సంఘాలు
- నగరంలో భారీ సభ, ర్యాలీ
- ఓటర్ల నుండి మంచి స్పందన : కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి ఫిబ్రవరి 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫోరం (పిడిఎఫ్) అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు సోమవారం నామినేషన్ దాఖలు చేయగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, తదితర ప్రజా సంఘాల కార్యకర్తలు వేలాది మంది తరలి వచ్చారు. స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన సభలో దాదాపు 70 సంఘాల నాయకులు పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే మస్తాన్‌వలి, యువజన నాయకులు చందు మద్దతు తెలిపారు. కెఎస్ లక్ష్మణరావుకు నామినేషన్ ఫీజును అంగన్‌వాడీ యూనియన్ నాయకులు అందచేశారు. అనంతరం వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి నగరంపాలెం మీదుగా కలెక్టరేట్ వరకూ భారీ ర్యాలీ జరిగింది.

తొలుత యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో కెఎస్ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా తప్పు చేస్తే తప్పని చెబుతూ, మంచి చేస్తే అభినందిస్తూ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నామని అన్నారు. ఎన్నో ఆశలతో ప్రజలు కూటమి ప్రభుతాన్ని ఎన్నుకున్నారని, కానీ 8 నెలలకే అసంతృప్తి పెద్ద ఎత్తున వస్తోందన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. రాబోయే కాలంలో 15 వేల పాఠశాలలు మూతపడబోతున్నాయని చెప్పారు. నిర్బంధం పెరగుతుందన్నారు. ఈ నేపథ్యంలో లక్ష్మణరావు లాంటి నిజాయితీ పరులను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చట్ట సభలలో బడా కోటీశ్వరులు పెరిగిపోయారని, మన కోసం మనమే చట్టాలు చేసుకోవాలని చట్ట సభలను కూడా ఆక్రమించారన్నారు. దీంతో ప్రజా సమస్యలు వారు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. చట్ట సభల్లో ప్రజల కోసం నిలబడే వ్యక్తి లక్ష్మణరావు అని తెలిపారు. ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి మాట్లాడుతూ కెఎస్ లక్ష్మణరావు ఎన్నిక రాష్ట్రానికి చారిత్రాత్మక అవసరం అన్నారు. గ్రాడ్యుయేట్, టీచర్ల ప్రాతినిధ్యం ఉండాల్సిన సీట్లలో కూడా ఇప్పటికే కొన్నింటినీ రాజకీయ పార్టీలు ఆక్రమించాయని, మిగిలిన వాటిని ఆక్రమించాలని చూస్తున్నారన్నారు. ప్రజల గొంతుక మండలిలో వినిపించటానికి పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. జనచైతన్య వేదిక అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ కులం, డబ్బు వంటి

▶ 2లో

ఎన్నికల రిటర్నింగ్ అధికారి నాగలక్ష్మికి నామినేషన్ పత్రాలిస్తున్న అభ్యర్థి లక్ష్మణరావు తదితరులు

ఏసీబీకి చిక్కిన ఎంఇఒ

విశ్రాంత ఉపాధ్యాయుని పిఎఫ్ ఫైల్ ట్రెజరీకి పంపడానికి లంచం

ప్రజాశక్తి-చిలకలూరిపేట : ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయుని పిఎఫ్ ఫైల్ క్లియర్ చేయడానికి లంచం తీసుకుంటూ చిలకలూరిపేట ఎంఇఒ ఎం.లక్ష్మిభాయ్ సోమవారం ఏసీబీకి పట్టుబడ్డారు. బాధిత ఉపాధ్యాయుని కథనం ప్రకారం.. చల్లా వెంకట శ్రీనివాసరావు అనే వ్యక్తి ఉపాధ్యాయునిగా రిటైర్ అయ్యారు. అతనికి సంబంధించిన పిఎఫ్ ఫైల్‌ను ట్రెజరీకి పంపకుండా పదేపదే కార్యాలయం చుట్టూ తిప్పించుకుని రూ.30 వేలు డిమాండ్ చేశార. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. మధ్యవర్తి ద్వారా డబ్బును తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇదిలా ఉండగా ఉపాధ్యాయులకు సెలువులు, మెటర్నిటీ లీవులు తదితరాలకు ఒక్కో ఉపాధ్యాయుని వద్ద రూ.300 చొప్పున వసూలు చేస్తున్నారని, ఆడిటింగ్ అంటూ రూ.100 తీసుకుంటూన్నారని ఎంఇఓపై ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు.

మిర్చి యార్డులో భారీగా పెరిగిన రద్దీ

ఒకే రోజు 1.67 లక్షల టిక్కీలు రాక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు మిర్చి యార్డులో గత రెండు రోజుల శెలవుల అనంతరం సోమవారం రద్దీ మరింత పెరిగింది. ఒకేసారి 1,67,623 టిక్కిలు రాగా పాత నిల్వలతో కలిపి 1,55,519 టిక్కిలు అమ్ముడుపోయాయి.

యార్డులో ఇంకా 77,687 టిక్కిలు నిల్వ ఉన్నాయి. నాన్ ఎసి కామన్ వెరయిటీ 334 రకం కనీస ధర రూ.9 వేలు, గరిష్ట ధర రూ.13,600 పలికింది. నెంబరు 5రకం రూ.9500 -13,500, 273 రకం రూ.10,000 -13,500 , 341 రకం రూ.10 వేలు-రూ.14,500, 4884 రకం రూ.9000, రూ.12,000 వరకు ధరలు లభించాయి. గత ఏడాదితో పోలిస్తే ప్రతి వెరయిటీకి గరిష్టంగా రూ.5 నుంచి 8 వేలకు ధరలు తగ్గాయి. అలాగే పేరెన్నిక స్పెషల్ వెరయిటీలు తేజ,బాడిగ ధరలు కూడా భారీగా తగ్గాయి. తేజ కనిష్ట ధర రూ.10 వేలు, గరిష్ట ధర రూ.13,800 పలికింది. బాడిగ కనిష్ట ధర రూ.10 వేలు, గరిష్ట ధర రూ.13,200 లభించింది. దేవనూరు డీలక్స్ కనిష్టం రూ.10 వేలు, గరిష్టం రూ.13,400 వచ్చింది. ఈ మూడు వెరయిటీల ధరలు కూడా గత ఏడాదితో పోల్చుకుంటే క్వింటాలు రూ. 8 వేల వరకు తగ్గింది. రాష్ట్రం నలుమూలల నుంచి గుంటూరు యార్డుకు సరుకు వస్తున్నా ధరలు ఆశాజనకంగా లేకపోవడం వల్లరైతులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. అయితే కోల్డ్ స్టోరేజీలో ఉన్న పాత నిల్వలు కదలడం లేదు. కొత్త సరుకుకు ధరలు పెరగడం లేదు. గత ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో సగటున క్వింటాలు మిర్చి ధర రూ.18 వేలు ఉండగా ఈ ఏడాది ప్రస్తుతం రూ.12 వేలు దాటడం లేదు. కొత్త సరుకు తీసుకుని వచ్చిన రైతులకు కూడా తీవ్ర నిరాశ ఎదురవుతోంది.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

40 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు - చివరి రోజు 22 మంది

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి ఫిబ్రవరి 27న జరిగే ఎన్నికలకు సోమవారంతో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. చివరి రోజు భారీగా నామినేషన్లు వేశారు. ఒక్క రోజే 22 మంది అభ్యర్థులు 43 సెట్లు దాఖలు చేశారు. ఈనెల 3 నుండి 10వ తేదీ వరకూ జరిగిన నామినేషన్ల స్వీకరణలో మొత్తం 40 మంది అభ్యర్థులు 69 సెట్లు దాఖలు చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. 13వ తేదీ వరకూ నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుంది.

WANTED

ప్రజాశక్తి దినపత్రిక

గుంటూరు సిటీ, మంగళగిరి, మాచర్ల లలో పనిచేసేందుకు సిబ్బంది కావలెను.

➡ గుంటూరు సిటీ - సబ్ ఎడిటర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు, విలేఖర్లు
➡ మంగళగిరి - డివిజన్ కో-ఆర్డినేటర్/మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్
➡ మాచర్ల - డివిజన్ కో-ఆర్డినేటర్/మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్

ఆకర్షణీయమైన వేతనం, అలవెన్సులు ఇవ్వబడును.

గుంటూరులో పనిచేయుటకు యాడ్ డిజైనర్ కావలెను

ప్రజాశక్తి కార్యాలయం
2/18, బ్రాడీపేట, గుంటూరు.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్: 94900 99 225

అబ్జర్వర్‌కు పుష్పగుచ్ఛం అందచేస్తున్న కలెక్టర్

కలెక్టరేట్‌ను సందర్శించిన ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు కరుణ

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన వి.కరుణ సోమవారం మధ్యాహ్నం కలక్టరేట్‌ను సందర్శించారు. రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఎన్నికల పరిశీలకులకు పుష్పగుచ్ఛం అందించి నామినేషన్ల స్వీకరణ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై ఈ సందర్భంగా వివరించారు.

రాష్ట్రస్థాయి ఫ్లోర్‌బాల్ పోటీల్లో కె-రిడ్జ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బాపట్ల జిల్లా మార్టూరు లోని మార్కెట్ యార్డ్‌లో ఆంధ్రప్రదేశ్ ఫ్లోర్ బాల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అండర్-17 ఫ్లోర్ బాల్ స్టేట్ లెవెల్ ఛాంపియన్ షిప్ బాలికల విభాగంలో కె-రిడ్జ్ స్కూల్ జట్టు తతీయ స్థానాన్ని కైవసం చేసుకుందని పాఠశాల పి.డి.ఎం కిషోర్ బాబు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో స్కూల్ ప్రిన్సిపాల్ జి. బర్నబాస్ మాట్లాడుతూ కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో చదువుతో పాటు ఆటలలో కూడా ప్రతిభ కనపరుస్తూ అందరి ప్రశంశలు అందుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో క్యాంపస్ ఇంచార్జ్ కోట బాపూజీ, అకాడమిక్ కో-ఆర్డినేటర్ పుట్ట హేమంత్, పి.డి లు భాను ప్రకాష్, మహితలు విద్యార్థులను అభినందించారు.

లక్ష్మణరావుకు నీరాజనం

(మొదటి పేజీ తరువాయి)

ఇతర ప్రలోభాలకు లొంగకుండా ప్రజల కోసం పనిచేసే కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా విలువలను కాపాడుకుంటూ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు నిజాయితీగా పని చేస్తున్నామన్నారు. నిజాయితీకి ఓటర్లు పట్టం కట్టాలన్నారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ కెఎస్ లక్ష్మణరావు ఈ నియోజకవర్గానికే కాకుండా, రాష్ట్రంలో పోరాడే వారందరికీ ప్రతినిధి అని చెప్పారు. ర్యాలీ అనంతరం ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మీడియాతో మాట్లాడుతూ క్షేత్ర స్థాయి ప్రచారంలో ఓటర్ల నుండి మంచి స్పందన వస్తుందని అన్నారు. గ్రాడ్యుయేట్లు, టీచర్లు వారి ప్రాతినిధ్యం కోసం రాజ్యాంగం కేటాయించిన స్థానాల్లోనూ రాజకీయ పార్టీలు పోటీ చేస్తున్నాయని చెప్పారు. 2007లో శాసన మండలి పునరుద్ధరించిన నాటి నుండి 18 ఏళ్లలో 14 మంది పిడిఎఫ్ ఎమ్మెల్సీలు గెలుపొంది అత్యంత నిజాయితీతో పనిచేస్తున్నామని, భవిష్యత్‌లోనూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

సభలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి, అవాజ్ రాష్ట్ర కార్యదర్శి చిష్టీ, ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్, ప్రొఫెసర్స్ అసోసియేషన్ నాయకులు నాగయ్య, ఐలు జాతీయ నాయకులు నర్రా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు రమేష్, మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నాయకులు కుమార్, జెవివి రాష్ట్ర కార్యదర్శి కుర్రా రామారావు, పాలిటెక్నిక్ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం నాయకులు స్వాతి, సచివాలయ ఉద్యోగుల సంఘాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనురాధ, డాక్టర్ వసుంధర, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు సిహెచ్.నాగబ్రహ్మాచారి, సన్ అసోసియేసన్ నాయకులు యశ్వంత్, నర్సింగ్ అసోసియేషన్ నాయకులు స్వచ్ఛంద ప్రసాద్, జె.ఎల్.అసోసియేషన్ నాయకులు కైలాష్‌నాద్, మేధావుల ఫోరం నాయకులు అవధానుల హరి ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ నాయకులు గాంధీ, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రామన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్, ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు రవిశంకర్, ఎఐటియుసి నగర అధ్యక్షులు అంజిబాబు, యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎ.ఎన్.కుసుమ కుమారి, రాష్త్ర కార్యదర్శులు ఎస్‌పి మనోహరకుమార్, కెఎ ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్, పల్నాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె శ్రీనివాసరెడ్డి, ఎం మోహనరావు, బాపట్ల జిల్లా అధ్యక్ష్య కార్యదర్శులు ఎ శ్రీనివాసరావు, కె వినయ్‌కుమార్, ఎన్‌టిఆర్‌జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె శ్రీనివాసరావు, ఎ సుందరయ్య, కృష్ణాజిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి షౌకత్ హెస్సేన్, బి కనకారావు, ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ ముస్తాఫా ఆలి, ఆర్.రవికుమార్, వివిధ సంఘాల నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు.

సందడిగా.. భారీ ర్యాలీగా..

నామినేషన్ సందర్భంగా నగరంలో భారీ ర్యాలీ చేపట్టారు. అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు, పిడిఎఫ్ మాజీ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వరరావు, బి.గోపిమూర్తి, మాజీ ఎమ్మెల్సీ బి.నాగేశ్వరరావు తదితరులు ర్యాలీలో అగ్రభాగాన నడవగా, వేలాది మంది కార్యకర్తలు జెండాలు చేతబూని ర్యాలీలో నడిచారు. వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి కలెక్టరేట్ వరకూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, వివిధ రంగాల ప్రజలు వేలాది మందితో ర్యాలీ ఉత్సాహంగా సాగింది. డప్పు దరువులకు కార్యకర్తలు నృత్యాలు చేశారు. టపాసులు కాలుస్తూ సందడి చేశారు. కెఎస్‌ను గెలిపించాలంటూ దారి పొడవునా నినాదాలతో హోరెత్తింది. మార్గ మధ్యలో పలు సంఘాల నాయకులు పూలు, మాలలతో స్వాగతం పలికి మద్దతు ప్రకటించారు.

క్రికెట్ టోర్నీలో కేరళ శుభారంభం

ప్రారంభమైన సౌత్‌జోన్ క్రికెట్ టోర్నీ - ఉత్కంఠ మ్యాచ్‌లో కర్ణాటకపై తమిళనాడు విజయం

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక ఎసిఎ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఐఎ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ప్రారంభమైంది. ఆడిట్ జనరల్ కార్యాలయం డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ కల్లూరి భాస్కర్, కిషోర్ రెడ్డి, ఆర్. శ్యామ్, రాకేష్ నాయక్, ఎన్. నిఖిల ప్రారంభించారు. ఇండియన్ ఆడిట్స్ అకౌంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ వరకు 4 రోజుల పాటు టోర్నమెంట్ జరుగునుంది. టోర్నీలో తలపడేందుకు ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న జట్లు స్టేడియంకు చేరుకున్నాయి.

తొలి మ్యాచ్‌లో కేరళ జట్టు శుభారంభం చేసింది. మొదట ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వర్సెస్ కేరళ మ్యాచ్‌లో టాస్ గెలిచిన కేరళ బౌలింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో ఆంధ్రప్రదేశ్- తెలంగాణ జట్టు 7 వికెట్ల నష్టానికి 96 పరుగులు చేసింది. రవితేజ 40, యష్ కొటారి 26 పరుగులు చేశారు. కేరళ జట్టు బౌలర్ అంకిత్ మిశ్రా నాలుగు ఓవర్లలో 17 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీశారు. కార్తికేయ 11 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీసుకున్నారు. 97 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కేరళ జట్టు 18.3 ఓవర్లలోనే 4 వికెట్ల నష్టానికి 100 పరుగులు చేసి 6 వికెట్ల తేడాతో సునాయాజ విజయాన్ని నమోదు చేసింది. మహమ్మద్ షన్ను 49 బంతులలో 43 పరుగులు, శ్యామ్సన్ 25 పరుగులు చేశారు. ఆంధ్రా, తెలంగాణకు జట్టుకు చెందిన రవితేజ 1 వికెట్ తీసి 9 పరుగులివ్వగా సన్నీ 1 వికెట్ తీసి 15 పరుగులిచ్చాడు.

అనంతరం తమిళనాడు వర్సెస్ కర్ణాటక మ్యాచ్ రసవత్తరంగా సాగింది. టాస్ గెలిచిన తమిళనాడు జట్టు బౌలింగ్ ఎంచుకోగా బ్యాటింగ్‌కు దిగిన కర్ణాటక జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 4 వికెట్ల కోల్పోయి 169 పరుగులు చేసింది. హెచ్. అర్జున్ 47 పరుగులతో అజేయంగా నిలవగా శరత్ బీఆర్ 23 బంతుల్లో ఆరు ఫోర్లు, ఒక సిక్స్‌తో 40 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్ ఆడాడు. కెప్టెన్ జె.సుచిత్ 16 బంతుల్లో రెండు సిక్స్ లు, రెండు ఫోర్లతో 31 పరుగులు తీసి నాటౌట్‌గా నిలిచారు. తమిళనాడు జట్టు బౌలర్లు విఘ్నేష్, అశ్విన్ బాలాజీ, పాండియా రాజ్ ఒక్కో వికెట్ తీశారు. 170 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ దిగిన తమిళనాడు జట్టు ధాటిగానే ఆడడంతో చివరి ఓవర్ చివరి బంతి వరకు మ్యాచ్ ఉత్కంఠంగా సాగింది. చివరి ఓవర్‌లో ఆరు బంతులకు 8 పరుగులు తీయాల్సి ఉండగా ఐదు బంతుల్లో ఏడు పరుగులు తీసి మ్యాచ్‌ను టై చేశారు. చివరి బాల్‌ను చాకచక్యంగా బైస్ రన్ తీయటం ద్వారా తమిళనాడు జట్టు విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. వేదాంత్ భరద్వాజ్ 57 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 83 పరుగులతో అదరగొట్టి జట్టుకు విజయాన్ని అందించాడు. విఘ్నేష్ 27 పరుగులు చేసి మ్యాచ్ కు వెన్నుదన్నుగా నిలిచారు. కర్ణాటక బౌలర్స్ దర్శన్ 2 వికెట్లు తీసి 13 పరుగులు ఇవ్వగా, జై 2 వికెట్లు పడగొట్టి 31 రన్స్ ఇచ్చారు.

నేటి మ్యాచ్‌ల వివరాలు..

మంగళవారం ఉదయం 9 గంటలకు ఆంధ్ర, తెలంగాణ జట్టు - తమిళనాడు జట్ల మధ్య, మధ్యాహ్నం ఒంటిగంటకు కేరళ-కర్ణాటక రాష్ట్రాల మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ తరపున జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో ప్రాతినిధ్యం వహించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన నీలం మణి శ్రావణిని నిర్వాహకులు అభినందించి బహుమతి అందజేశారు. గతంలో కామన్‌వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ సర్టిఫికెట్ పొందడమే గాక ఆక్లాండ్‌లో జరిగిన 84 ప్లస్

కిలోల ఈక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ క్లాస్ సబ్ జూనియర్ కోటాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శ్రావణి జాతీయ, అంతర్జాతీయ ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రభుత్వాలు, ప్రఖ్యాత వ్యక్తులు, సంస్థలు నుండి బహుమానాలు, ప్రశంసలు అందుకున్నారు.

ప్రతిభ చూపితే రంజీలు, ఐపిఎల్‌లో అవకాశం

టోర్నీని ప్రారంభించిన విజయవాడ ఆడిట్ జనరల్ కార్యాలయం సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ భాస్కర్ కల్లూరి మాట్లాడుతూ నిరంతరం తమ పనిలో నిమగ్నమై ఉంటున్న ఉద్యోగులు ఈ క్రికెట్ పోటీలు ఆటవిడుపుగా ఉంటాయని అన్నారు. విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో తొలిసారి నిర్వహిస్తోన్న సౌత్‌జోన్ క్రికెట్ టోర్నమెంట్ ఇది అని చెప్పారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని కోరారు. మంగళగిరి స్టేడియం క్రీడలకు అద్భుతమైన వేదికగా నిలిచిందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం తొలిసారి రాష్ట్రంలో ఈ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. ఈ మ్యాచ్‌ల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు రంజీ, ఐపీఎల్ వంటి టోర్నీల్లో పాల్గొనే అవకాశం దక్కుతుందన్నారు.

నులి పురుగులతో పిల్లల్లో ఎదుగుదల లోపం

19 ఏళ్లలోపు వారంతా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
నులిపురుగులు బాలలను శక్తిహీనులుగా మారుస్తాయని, అన్ని విధాలా ఆరోగ్యాన్ని క్షీణింపజేస్తాయని కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సరఫరా చేస్తున్న నులిపురుగుల మాత్రలను 19 ఏళ్ల లోపు బాల బాలికలు అపోహలు వీడి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా మండల కేంద్రం ముప్పాళ్ల గ్రామంలో సోమవారం ఆయన పర్యటించారు. చిన్నారులకు నులి పురుగుల నివారణ మాత్రలు స్వయంగా వేశారు. అనివార్య కారణాలతో మొదటి రోజు మాత్రలు అందకపోతే ఈ నెల 20వ తేదీన మళ్లీ పంపిణీ చేస్తారని చెప్పారు. చిన్నారులు ఎక్కువగా మట్టిలో ఆడుకోవడం, చేతులు పరిశుభ్రం చేసుకోకపోవడంతో ఈ పురుగులు శరీరంలోకి ప్రవేశిస్తాయని తెలిపారు. దీంతో ఆరోగ్యం క్షీణిస్తుందన్నారు. 50 శాతానికి పైగా చిన్నారులు ఏదొక రకం నులి పురుగుల బారిన పడి రక్తహీనతకు, అనారోగ్యానికి గురవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయన్నారు. పల్నాడు జిల్లాలో 1 నుంచి 19 ఏళ్ల వయసు కలిగిన బాలబాలికలందరూ ఆల్బెండజోల్ మాత్రలను తీసుకొని ఈ కార్యక్రమమాన్ని జయప్రదం చేయాలన్నారు. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత అల్బెండజోల్ మాత్ర తీసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి మాట్లాడుతూ నులి పురుగుల వల్ల కలిగే అనారోగ్య సమస్యలను వివరించారు. పిల్లలలో ఈ నులి పురుగుల వల్ల రక్తహీనత, నీరసం, ఆయాసం, ఎదుగుదల లోపించడం, మల మూత్ర విసర్జన ప్రదేశాల్లో దురద, చర్మంపై ఎర్రని దద్దులు, దురదరావడం, బరువు తగ్గడం, పోషకాహార లోపం, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, మలంలో రక్తం పడడం, జ్వరం, తలనొప్పి, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. నులి పురుగులు శరీరంలోకి ప్రవేశించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త 1 నుంచి 19 ఏళ్ల వయసు లోపు బాల బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలను తీసుకొని 100 శాతం లక్ష్యాలను పూర్తిగా సాధించాలని కోరారు. కార్యక్రమంలో డీఈవో ఎల్.చంద్రకళ, ఇన్‌చార్జి రెవెన్యూ డివిజనల్ అధికారి రమణకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థినులకు మాత్రలు వేస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

పీడీఎస్ బియ్యం స్వాధీనం

తెనాలి : ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన వ్యక్తిపై మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక సుల్తానాబాద్‌లోని ఓ ఇంట్లో రేషన్ బియ్యం ఉందన్న సమాచారంతో సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. 29 బియ్యం బస్తాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఇంటి యజమానిపై కేసు నమోదు చేశారు. బియ్యం ఎక్కడ నుంచి తెచ్చిందీ, ఎవరికి విక్రయిస్తుందీ ఆరా తీస్తున్నారు.

ప్రమాదాలకు కారణాలను వివరిస్తున్న కలెక్టర్, ఎస్పీ

వాహన నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : ఎస్పీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించకపోవడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్లే అధిక శాతం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పల్నాడు ఎస్పీ కంచి శ్రీనివాసరావు తెలిపారు. వాహన నిబంధనలు అతిక్రమించే వారిపై కఠినంగా వ్యవహరించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. నరసరావుపేట కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశం కలెక్టర్ అరుణ్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రమాదాలకు సంబంధించిన డేటాను పరిశీలించి వాటి నివారణకు తీసుకోవాల్సిన పలు సూచనలు చేశారు. గుర్తించిన బ్లాక్ స్పాట్లలో సంబంధిత శాఖాధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ, రవాణా, ఆర్అండ్‌బీ, జాతీయ రహదారులు, ఆరోగ్య శాఖలు పోలీసు శాఖను సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు హెల్మెట్ ధరించేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. యూటర్న్ల దగ్గర సైన్ బోర్డులు, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలన్నారు. మండల కేంద్రం రొంపిచర్ల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద అద్దంకి-నార్కెట్ పల్లి జాతీయ రహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ఫ్లైఓవర్ నిర్మాణానికి అవకాశాలను పరిశీలించాలని ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశించారు. నోడల్ అధికారి ఈ- డర్ యాప్‌పై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంపైన నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి సంజీవరావు, ఆర్అండ్‌బీ ఈఈ రాజా నాయక్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందించాలి

ప్రజాశక్తి-మంగళగిరి
నగరంలోని గౌతమ బుద్ధ రోడ్‌లో నాటుకోడి-రాగిముద్ద హోటల్‌ను మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, జనసేన నాయకులు, ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, కట్టెపోగు బసవరావు తదితరులు పాల్గొన్నారు.

నలుగురు జూదరుల అరెస్ట్

ప్రజాశక్తి- మాచర్ల
ఓ పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి, వారి నుంచి రూ.45,250ల నగదును స్వాధీనం చేసుకుని, నాలుగు సెల్‌ఫోన్లు సీజ్ చేసినట్లు మాచర్ల రూరల్ ఎస్ఐ రవి కుమార్ తెలిపారు. పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సోమవారం మాచర్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి కంభంపాడు గ్రామ శివారు పొలాలలో సిబ్బందితో కలిసి ఆయన దాడులు నిర్వహించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మానవత్వం చాటుకున్న హోంమంత్రి

రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రురాలికి సపర్యలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
నరసరావుపేట పట్టణ సమీపంలో గుంటూరు-కర్నూలు రాష్ట్రీయ రహదారి మార్గం, వినుకొండ రోడ్డు వై జంక్షన్ వద్ద సోమవారం తెల్లవారు జామున ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురైంది. అదే సమయంలో శ్రీశైలం వెళ్తున్న రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రమాదాన్ని గమనించారు. తన కాన్వాయ్‌ను నిలిపి, ప్రమాదంలో గాయపడిన యువతి వద్దకు వెళ్లి ధైర్యం చెప్పారు. క్షతగాత్రురాలికి నీరు తాగించి సేద తీర్చారు. చికిత్స నిమిత్తం మరో వాహనాన్ని ఏర్పాటు చేసి వెంటనే ఆస్పత్రికి తరలించారు. హోంమంత్రి అనిత స్పందించిన తీరుపై స్థానికులు ప్రశంసలు కురిపించారు. మానవత్వం చాటుకున్నా రంటూ పలువురు అభినందించారు.

యువతికి మంచినీరు అందిస్తున్న హోంమంత్రి అనిత

చిట్‌ఫండ్ పుల్లారావుకు రిమాండ్

మరోమారు రోడ్డెక్కిన బాధితులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
సాయి సాధన చిట్ ఫండ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పాలడుగు పుల్లారావు ఖాతాదారులను, డిపాజిట్‌దారులను రూ.350 కోట్ల మేర మోసగించిన విషయం విదితమే. నిందితుడికి ఈ నెల 21వ తేదీ వరకు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇన్‌ఛార్జి న్యాయ అధికారి ఆశీర్వాదం పాల్ రిమాండ్ విధించారు. గుంటూరులో నమోదైన ఓ కేసుకు సంబంధించి గుంటూరు జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న పుల్లారావును ఒకటో పట్టణ పోలీసులు.. పీటీ వారెంట్‌పై న్యాయ అధికారి ఎదుట హాజరు పరిచారు. న్యాయ అధికారి ఈనెల 21 వరకు రిమాండ్ విధించారు. పుల్లారావును మరో 20 రోజులపాటు పోలీస్ కస్టడీకి ఇవాల్సిందిగా పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. గంటూరు నుంచి ఆయనను కోర్టుకు తీసుకువస్తున్న నేపథ్యంలో కోర్టు, చిట్ ఫండ్ కార్యాలయం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సమాచారం తెలుసుకున్న బాధితులు అధిక సంఖ్యలో చిట్ ఫండ్ సంస్థ వద్దకు చేరుకున్నారు. తమకు న్యాయం చేయాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చిట్ ఫండ్ వ్యవహారం మొత్తం కోర్టులో ఉన్న నేపథ్యంలో బాధితులు సంయమనం పాటించాలని పోలీసులు సూచించారు.

న్యాయస్థానం వెలుపల పుల్లారావు

NOTICE
IN THE COURT OF THE PRL . CIVIL JUDGE (SENIOR DIVISION):: GUNTUR
H.M.O.P.NO.54/2023
Between:
Reddybattula Naveen... Petitioner
And
Reddybattula @Kasu Komali Devi
.... Respondent
To,
Reddybattula @ Kasu Komali Devi, W/o.Reddybattula Naveen, D/o.Kasu Anji Reddy, Hindu, aged about 34 years, Private Employee, R/o.Kotta Uppalapadu Village, Nuzendla Mandal, Palnadu Dist,
పై నెంబరు ఓ.పి.ని పిటీషనరు,రెస్పాండెంటుతో జరిగిన వివాహంను రద్దు పరిపించమని కొరుతూ దాఖలు చేయగా సదరు పిటీషనులో రెస్పాండెంటు అయిన మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది.28-02-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:28-02-2025
మూలె వెంకట సుబ్బారెడ్డి,
పిటీషనరు తరపు న్యాయవాది,
గుంటూరు.

డాక్యుమెంట్లు పోయినవి
డాక్యుమెంట్ నెం.933/1984, 932/1984 ఎస్ఆర్ఓ తాడికొండ రిజిష్టర్ ఆఫీసులో రిజిష్టర్ అయిన డాక్యుమెంట్లు పిడుగురాళ్ళ కూరగాయలమార్కెట్ గుంటూరు బస్టాండ్ దగ్గర డాక్యుమెంట్లు జారిపోయినవి. ఎవరికైనా కనిపించిన యెడల ఈ క్రింది నెంబరుకు ఫోన్ చేయగలరు.
జొన్నల జయలక్ష్మి,
కళ్యం టౌన్‌షిప్,
బాలాజీ టవర్, ఫ్లాట్‌నెం. 406,
పిడుగురాళ్ళ, సెల్ : 9160730479

IN THE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KAKINADA
O.S.No.69 / 2023
Between:
Basava Adilakshmi ...Plaintiff
and
1. Kalapureddy Anjireddy & others
...Defendants
To: Defendant-1:
Kalapureddy Anjireddy, S/o. Lova Raju, Hndu, aged 70 years, D.No.92-17-1598, Near Vijetha Public School, A.T. Agraharam, Ramireddy Nagar, Guntur - 522 004, Gutur District, Andhra Pradesh.
పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**19-02-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
బోయనపల్లి రాధాకృష్ణ
ఎ.అనిల్‌కుమార్ రాజా
అడ్వకేట్స్, డో.నెం.6-1-9, జవహార్ వీధి, కాకినాడ, కాకినాడ జిల్లా, సెల్: 9440323951

IN THE COURT OF THE HON'BLE XII ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD
O.P.No. 402 OF 2024
Between:
Chinthakayala Ramakrishna
...Petitioner
AND
D. Gopaiah Nayak and another
...Respondents
To,
R-2: Shaik Babu Rizwan, S/o. Anwar Vali, Aged: Major, Occ: Owner, R/o. H.No. 5-10-14, Thanda Vari Street, Tenali, Ithanagar, Tenali, Guntur District, Andhra Pradesh State-522201.
NOTICE
Please take notice that the above Petitioners have filed the above O.P. for compensation against you and R1 & R3. Several times notices was issued to you through court and R.P. but you have failed to receive the same. The case is posted on the day of **16-04-2025** for your appearance, on that day you have to appear either personally or through your counsel at 10.30 a.m. otherwise the matter will be decided in your absence.
(BY THE ORDER OF THE COURT)
Sd/- **L.R.PRAKASH,**
C.D.ARUNA,
H. SHARON, Advocates,
H.No. 10-308/A/2, Vasanthapuri Colony, Malkajgiri, Hyderabad.
Cell: 9866611022

టెండరు ప్రకటన
గుంటూరు జిల్లా, తెనాలి మండలం, తెనాలి పట్టణము నందు గల శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానమునకు ఈ క్రింది తెలిపిన పనులకు గాను రిజిష్టర్ కాంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనులకు గాను టెండరు షెడ్యూల్సును ది.11 -02-2025 నుండి ది. 25-02-2025 సాయంత్రం గం.4-00ల వరకు శ్రీ స్వామి వారి దేవస్థానము కార్యాలయము నందు పొందవచ్చును. టెండరు దరఖాస్తుతో పాటు టెండరు ధరావత్తు పైకము, డి.డి. గాని నగదు గానీ చెల్లించి రశీదును పొంది ఇందుతో జతపర్చవలెను పూర్తి చేసిన టెండర్లు ది 26-02-2025 ఉదయం గం. 12-00ల వరకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం గం.4-00లకు సీల్డ్ టెండర్లను కార్యనిర్వహణాధికారి గారిచే తెరవబడును. పూర్తి వివరముల కొరకు శ్రీ స్వామి వారి దేవస్థానము కార్యాలయము నందు పనిదినములలో సంప్రదించగలరు.

పనిపేరు	అంచనా విలువ	టెండరు ధరావత్తు	టెండరు షెడ్యూలు ఖరీదు	పనిపూర్తి చేయుకాలం
అర్చక క్వార్టర్స్ మిగిలిన పనులు	రూ. 2,00,000/-	రూ.2,000/-	రూ. 1,000/-	1 నెల

తెనాలి
తేది: 11-2-2025
కార్యనిర్వహణాధికారి

మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కలెక్టర్

మృతుల కుటుంబ సభ్యులను కలెక్టర్ పరామర్శ

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మిర్చి కోతకు వెళ్లి వస్తూ ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన వ్యవసాయ కూలీల కుటుంబ సభ్యులను కలెక్టర్ పి.అరుణ్ బాబు సోమవారం పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులకు తక్షణ సాయంగా ఒక్కొక్క కుటుంబానికి రూ.25వేలు మట్టి ఖర్చుల నిమిత్తం అందజేసి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో నరసరావుపేట ఇన్చార్జ్ ఆర్డీవో రమణా కాంత్‌రెడ్డి, తహశీల్దార్ భవానీ శంకర్, డిటి లక్ష్మీ ప్రసాద్ ఉన్నారు.

భూముల రీసర్వే పనులను పరిశీలిస్తున్న తహసీల్దార్ అరుణ్‌కుమార్

ముత్యాలంపాడు గ్రామంలో భూముల రీసర్వే

ప్రజాశక్తి- మాచర్ల రూరల్ :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచనల మేరకు మాచర్ల మండలం నందు ముత్యాలంపాడు గ్రామాన్ని పైలేట్ గ్రామంగా ఎంఎక చేసి రీసర్వే పనులు చేపట్టినట్లు తహశీల్దార్ బి. కిరణ్‌కుమార్ తెలిపారు. సోమవారం ముత్యాలంపాడు గ్రామం జరుగుతున్న భూముల రీసర్వే పనులను తహశీల్దార్ అరుణ్‌కుమార్ పరిశీ లించి మాట్లాడుతూ నందు 818 ఎకరములు భూమి ఉండగా, అందులో 130 ఎకరములు పట్టా భూమి కాగా మిగలిన భూమి ప్రభుత్వ భూమి అని తెలిపారు. పట్టా భూముల రైతులకు నోటిసు ఇచ్చి వారి భూములు కొలతలు వేస్తున్నట్లు చెప్పారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నామని, ప్రతి రైతు వారి భూముల కొలతలు సమయంలో హాజరై గట్టుతగాదాలు, విస్తీర్ణం మార్పులు సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని సూచనలు ఇచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు బత్తుల వాణి పాల్గొన్నారు.

ముప్పాళ్లలో కోఆపరేటీవ్ మార్కెటింగ్ సొసైటీ వద్ద యూరియా కోసం రైతులు బారులు

యూరియా కోసం రైతుల పాట్లు

ప్రజాశక్తి-ముప్పాళ్ల:

మండలంలో యూరియా కోసం రైతుల పాట్లు అంతా ఇంతా కాదు. మండలంలో రైతులు ఎక్కువగా దాల్వా పంటగా మొక్కజొన్నను సాగుచేస్తున్నారు. మొక్కజొన్న పంటకు యూరియా చాలా అవసరం. దీనిని అదనుగా భావించిన ఫర్టిలైజర్స్ దుకాణాదారులు బహిరంగంగా యూరియాను రూ,350 లకు అమ్మకాలు జరుపుతున్నారు. ఇప్పటికే పెట్టుబడి ఖర్చులు పెరిగి వ్యవసాయం భారమవుతోన్న రైతులు కొనలేక సొసైటీలు, గ్రోమోరు కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. అక్కడ కూడా యూరియా దొరకక పోవడంతో నిరాశతో వెనుదిరుగు తున్నారు. తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి యూరియా కొరతను తీర్చాలనీ, సొసైటీలకు యూరియా సప్లయిని పెంచి అధిక ధరలకు యూరియాను అమ్ముతున్న దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

ఆధార్ కేంద్రాలలో సేవల వివరాలు, ధరల ప్రదర్శన తప్పనిసరి : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆధార్ నమోదు కేంద్రంలో అందుబాటులో ఉన్న సేవలు వాటి వివరాలు ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలని కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి ఆధార్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు 0-5 సంవత్సరాల ఆధార్ ఎన్‌రోల్ మెంట్స్ కంప్లీట్ అవ్వాలని, 0- 5 సంవత్సరాల 15 నుంచి 17 సంవత్సరాల మాండేటరీ బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పల్నాడు జిల్లాలో 107 ఆధార్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

కిట్లు ఉంటే వాటిలో 63 ఆధార్ కిట్లు వివిధ మండలాల్లో పనిచేస్తున్నాయని, మిగతా 44కిట్లు కొన్ని హార్డ్వేర్ సమస్యలు ఉండటం వలన పనిచేయడం లేదని వాటిని మొత్తాన్ని పని చేసే విధంగా తగు చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. జిల్లాలోని ఆధార్ సెంటర్స్ ఆపరేటర్స్ అందరూ ప్రూఫ్ ఆఫ్ డాక్యుమెంట్స్ అప్లోడ్ చేసే టప్పుడు ప్రాపర్‌గా చెక్ చేసుకుని అప్లోడ్ చేయాలని ఎర్రర్స్, పెనాల్టీస్‌ని తగ్గించడానికి కృషి చేయాలన్నారు. డిస్టిక్ జిఎస్డబ్ల్యూస్ ఆఫీసర్ ఎం వెంకట రెడ్డి, డిస్టిక్ కోఆర్డినేటర్ (ఆధార్) ఎం.రమేష్ వారిని ఫీల్డ్ లెవల్లో అమలుపరచాలని ఆదేశించారు.

128 కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు

జిల్లా రెవెన్యూ అధికారి మురళి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మార్చి 17 నుండి జరగనున్న 10వ తరగతి పరీక్షలు128 కేంద్రాల్లో నిర్వహించానున్నామని జిల్లా రెవిన్యూ అధికారి మురళి సోమవారం వెల్లడిం చారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో 10వ తరగతి పరీక్షల నిర్వహణపై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. డిఆర్ఓ మాట్లాడుతూ రెగ్యులర్ - ఓపెన్ స్కూల్ విధానంలో కలిపి మొత్తం 26597 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. వీరిలో ఓపెన్ స్కూల్ విధానంలో 1200 మంది రాయనున్నారన్నారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలు, స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంలో మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ బాధ్యతలను నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ జస్వంతరావుకు అప్పగించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఒక హెల్త్ అసిస్టెంట్‌ను అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఏపరీక్షా కేంద్రానికి అయినా చేరుకునే విధంగా కీలకప్రాంతాల్లో మెడికల్ వ్యాన్లను సిద్ధంగా

సమావేశంలో పాల్గొన్న డిఆర్ఓ, డిఇఓ

ఉంచాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవిని ఆదేశం చారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా బస్సులు ఏర్పాటు చేయాలనీ, ఆర్టీసీ ప్రతినిథులను కోరారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. చంద్రకళ, నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు పాల్గొన్నారు.

పేదల గుండెకు భరోసా

గుండెపోటు బాధితులకు ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా రూ. 45వేలు విలువైన ఇంజక్షన్

డాక్టర్ ఉదయభాను

డాక్టర్ కె.పి.చారి

ప్రజాశక్తి- మాచర్ల :

ప్రస్తుతం చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ గుండె సంబంధిత వ్యాధులు ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఒకప్పుడు కాస్త వయసు పైబడినవారిలో ఈ సమస్య తలెత్తేది. అయితే మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా వయసుతో సంబంధం లేకుండా గుండెపోటు సంభవిస్తోంది. అకస్మాత్తుగా గుండెపోటు వచ్చినప్పుడు తొలిగంటలో ఓ అత్యవసర ఇంజక్షన్ ఇస్తే రోగి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది. అయితే అది కాస్త ఖర్చుతో కూడిన వ్యవహారం. ఇంజక్షన్ అందుబాటులో లేకపోవటం, ఆర్థిక సమస్యల కారణంగా సరైన సమయంలో వైద్యం అందక గుండెపోటుతో మరణించినవారి సంఖ్య అధికమవుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి గుండెనొప్పి రోగులకు స్వాంతన చేకూరేలా రూ.45వేలు విలువైన ఇంజక్షన్‌ను ఉచితంగా అందించ నుండడంతో పేద, మద్య తరగతి ప్రజల గుండెకు భరోసా కల్పించినట్టైయింది. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఇంజక్షన్ వివరాలను సోమవారం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ ఉదయభాను, జనరల్ మెడిసిన్ డాక్టర్ కెపి.చారి విలేకర్లకు వివరించారు. గుండెపోటుతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన వారి కోసం టెనెక్ట్‌ప్లేస్ ఇంజక్షన్లు మాచర్ల ప్రభుత్వ వైద్యశాలో అందుబాటులో వున్నాయని, ఇది పేదల ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు. ఇప్పటి వరకు ఈ ప్రాంతంలో ఎవరైన గుండెనొప్పికి గురైతే సరైన వైద్య సదుపాయాలు లేవని, 100 కిలోమీటర్లు పోవాల్సి వస్తుందన్నారు. ఇక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి వెళ్ళే సరికే చాలా మంది చనిపోతున్నారని చెప్పారు. మరణాలను అరికట్టేందుకు టెనెక్ట్‌ప్లేస్ ఇంజక్షన్లను ప్రభుత్వం ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రులకు సరఫరా చేయటంతో పలువురి ప్రాణాలను రక్షించగలిగా మని తెలిపారు. ఇటీవల 33 మంది గుండె పోటుతో ఆసుపత్రికి రాగా వారిలో అత్యవసరమైన ఏడు గురికి టెనెక్ట్‌ప్లేస్ ఇన్‌జంక్షన్లు వేయడంతో వారంతా ప్రాణాలతో బయటపడ్డారని తెలిపారు. ఈ ఇంజక్షన్ చేసిన అనంతరం వారికి అనుకూలమైన ఆసుపత్రికి వెళ్లే వరకు ప్రాణాలకు ఇబ్బంది వుండదని చెప్పారు. గుండెపోటుకు గురైన వారికి మొదటి గంట గోల్డెన్ అవర్ అంటారనీ, ఆ గంటలో ఈ ఇంజక్షన్ ఇవ్వటం వల్ల మూత పడిన రక్త నాళం తెరుచుకొని రక్తం సరఫరా సాఫీగా జరుగుతుందన్నారు. ప్రజలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

విద్యార్థులతో డిప్యూటీ డిఎంహెచ్ఓ, పాఠశాల సిబ్బంది

ఎంపీపీ పాఠశాలను సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

ప్రజాశక్తి - యడ్లపాడు

యడ్లపాడు ఎంపీపీ పాఠశాలను డిప్యూటీ డిఎంహెచ్ఓ పద్మావతి సందర్శించారు. విద్యార్థులకు చేతుల పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఎత్తులు, బరువులు పరిశీలించారు. అనంతరం పిల్లలకు నులిపురుగులు మాత్రలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ భరద్వాజ్, సిహెచ్ఓ పున్నారావు, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రారంభమైన పౌష్టికాహార పంపిణీ

లింగరావుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్‌లో పౌష్టికాహారం, విద్యా జ్యోతి స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.

రేషన్ షాపులపై విజిలెన్స్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని చిట్టాపురం, గోపువారి పాలెం, బొమ్మరాజుపల్లి గ్రామాలలోని రేషన్ షాపులపై విజిలెన్స్ అధికారులు సోమవారం తనిఖీలు చేశారు. విజిలెన్స్ సిఐ చంద్రశేఖర్, ఏవో ఆదినారాయణ ఆధ్వర్యంలో గోపువారి పాలెం రేషన్ షాపు నెంబర్ 28లో తనిఖీలు నిర్వహించి 3,800 కేజీల బియ్యం నిల్వలు,పంచదార 260 ప్యాకెట్లు అదనంగా ఉన్నట్లు గుర్తించారు. అనంతరం చిట్టాపురం రేషన్ షాప్ నెంబర్ 7, బొమ్మరాజుపల్లి రేషన్ షాప్ నెంబర్ 6లో తనిఖీలు చేసి సక్రమంగా ఉన్నా యన్నారు. విజిలెన్స్ అధికారులతో పాటు ఇన్చార్జి ఆర్ఐఓ శ్రీనివాసరావు,వీఆర్వో మరియదాసు ఉన్నారు.

నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

షికోకాయ్ షిటోరియో కరాటే స్కూల్‌కు ఛాంపియన్ షిప్

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి షికోకాయ్ షిటోరియో కరాటే స్కూల్ విద్యార్థులు ప్రతిభా పాటవాలు ప్రదర్శించి ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నారు. కృష్ణా జిల్లా విజయవాడలోని చెన్నుపాటిరామకోటయ్య ఇండోర్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కరాటే ఆద్వర్యంలో స్టేట్ కరాటే ఛాంపియన్‌షిప్ ఆదివారం జరిగింది. ఈ టోర్నమెంటులో సత్తెనపల్లికి చెందిన షీకోకాయ్ షిటో రియో" కరాటే స్కూలు విద్యార్థులు 11 మంది విజయఢంకా మోగించారు. విజయవాడలో జరిగిన స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్ కటా విభాగంలో 11 మంది విద్యార్థులు గెలుపొందారు అందులో 8 మంది విద్యార్థులు జూన్‌లో డిల్లీలో జరిగే జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు.

వ్యక్తిగత బాలికల కటా విభాగంలో : యం.దేవిశ్రీ - గోల్డ్ మెడల్, బి. అక్షయారెడ్డి - గోల్డ్, డి.బాలవైష్టవి-గోల్డ్, టి. నిఖిత - సిల్వర్.

వ్యక్తిగత బాలుర కటా విభాగంలో : యస్.యం.యస్.

మెడల్స్ సాధించిన కరాటే విద్యార్థులు

దినేష్ గోల్డ్, బి. సత్యన్నారాయణ - గోల్డ్, బి.టిష్యంత్ - గోల్డ్, యల్. కిదీట్-గోల్డ్, యం.వి.బాలాజీ-గోల్డ్, కె.తేజ్‌ప్రకాష్ సిల్వర్, యల్. గేష్టఅషిత్ - సిల్వర్, మెడల్స్ సాదించిన కరాటే స్కూల్ విద్యార్థులను స్టేట్ వైస్ ప్రెసిడెంట్ నల్లూరు మోహన్‌రావు, షిహాన్ అనుముల రాంబాబు, అనుముల రామయ్య ప్రత్యేకంగా అభినందించారు.

మృతుల కుటుంబాలకు 'కన్నా' పరామర్శ

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మిర్చికోతకు వెళ్లి వస్తూ ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన వ్యవసాయ కూలీల కుటుంబ సభ్యులను సోమవారం సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల పార్థీవ దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందనీ ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు దరువూరి నాగేశ్వరరావు, గోగినేని కోటేశ్వరరావు, బత్తుల నాగేశ్వరరావు, రావిపాటి మధుబాబు, మధిర రామ్మోహన్‌రెడ్డి, నాముశివ, రావిపాటి నానయ్య, కళ్ళం వీరభాస్కర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మేయర్‌పై అవిశ్వాసం నెగ్గుతుందా?

కూటమికి ప్రస్తుత బలం అంతంతమాత్రమే - మరో ఆరుగురికి గాలం వేయనున్న నేతలు ?

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కావటి మనోహర్ నాయుడిపై అవిశ్వాసం పెట్టడానికి టిడిపి కూటమి నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. నిబంధనలు ప్రకారం నాలుగేళ్లు పూర్తయిన తరువాతనే మేయర్ ,డిప్యూటీ మేయర్‌లపై అవిశ్వాసం ప్రవేశపెట్టవచ్చు. మార్చి 17వ తేదీ నాటికి మేయర్ కావటి మనోహర్ నాయుడు పదవీకాలం నాలుగేళ్లు పూర్తవుతుంది. ప్రస్తుతం ఉన్న 56 మంది కార్పొరేటర్లతో పాటు టిడిపికి నల్గురు, వైసిపికి ఇద్దరు, ఒక పిడిఎఫ్ సభ్యుడు ఎక్స్ అఫిషియో సభ్యులు ఉన్నారు. దీంతో సభలో మొత్తం 63 మంది సభ్యులు ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. అవిశ్వాసం పెట్టాలంటే సభలో ఉన్న సభ్యుల్లో 50 శాతం అంటే 32 మందికి తగ్గకుండా సభ్యులు జిల్లా కలెక్టర్‌కు నోటీసు ఇవ్వాలి. వెంటనే జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు సమాచారం ఇవ్వాలి. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అవిశ్వాసం ప్రవేశపెట్టడానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి. కలెక్టర్ ఈ సమావేశాన్ని నిర్వహించాలి. ఈ సమావేశం నిర్వహణకు కోరం ఉండాలి. కోరం ప్రకారం 2/3 మంది సభ్యులు సభకు హాజరు అయితేనే సమావేశం నిర్వహించాలి. కోరం లేకపోతే ప్రత్యేక సమావేశం వాయిదా వేయవచ్చు. కోరం ప్రకారం 42 మంది తప్పక సభకు హాజరు కావాలి. గుంటూరు నగర పాలక సంస్థలో ప్రస్తుతం 56 మంది కార్పొరేటర్లు ఉండగా వీరిలో ప్రస్తుతం 29 మంది టిడిపి కూటమిలో ఉన్నారు. ఇటీవల జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో నలుగురు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారు. దీంతో టిడిపి కూటమి బలం 33కి చేరింది. స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఆరుస్థానాలను గెలుచుకోవడం ద్వారా వైసిపిపై టిడిపి కూటమిపై చేయి సాధించింది. ఈనేపథ్యంలో అవిశ్వాసంకు టిడిపి నాయకులు సన్నద్ధం అవుతున్నారు. అయితే అవిశ్వాసం నెగ్గటానికి ప్రస్తుత బలం సరిపోదని నిబంధనల ప్రకారం సభకు హాజరు అయిన సభ్యుల్లో 2/3 వంతు మంది అనుకూల ఓటు వేయాలని అధికార వర్గాలు తెలిపాయి. కార్పొరేటర్లతో పాటు ఎక్స్‌అఫిషియో సభ్యులకు కూడా ఓటు ఉంటుంది. ప్రస్తుతం టిడిపికి ఉన్న 33 మంది కార్పొరేటర్లతో పాటు టిడిపి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపి కూడా కలిపితే వారి బలం 37కి చేరుతుంది. వైసిపికి కూడా ఇద్దరు ఎమ్మెల్సీలు ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉన్నారు. ప్రస్తుతం వైసిపికి ఉన్న 23 మంది కార్పొరేటర్లు, ఇద్దరు ఎక్స్ అఫిషియో సభ్యులు కలిపి వారి సంఖ్య 25 అవుతుంది. మొత్తం సభ్యులు 63 మందిలో 2/3 మంది సభ్యులు 42మంది సభ్యులుంటేనే అవిశ్వాసం నెగ్గుతుంది. ప్రస్తుతం ఉన్న 33 మంది కార్పొరేటర్లతో పాటు నలుగురు ఎక్స్ అఫిషియో సభ్యులతో కలిపి టిడిపి కూటమి బలం 37కి చేరుతుంది. అంటే ఇంకా ఆరుగురు కార్పొరేటర్ల మద్ధతు ఉంటేనే టిడిపి కూటమి ప్రవేశపెట్టే అవిశ్వాసం నెగ్గుతుంది. సభ జరగాలన్నా కనీసం 42 మంది సభ్యులు ఉండాలి. ఈనేపథ్యంలో మరో ఆరుగురు వైసిపి కార్పొరేటర్లకు టిడిపి గాలం వేయక తప్పకపోవచ్చు. మేయర్ అభ్యర్థి విషయంలో ఏకాభిప్రాయం రాకపోతే టిడిపి శిబిరంలో కూడా చీలిక రావచ్చునని వైసిపి నేతలు ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న 24 మందిలో ఎవ్వరూ వెళ్లరన్న ధీమాలో వైసిపి నేతలు ఉన్నారు.

ప్రసార మాధ్యమాల్లో ప్రచారానికి అనుమతి తీసుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రింట్, ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా ప్రచారం చేసుకునేందుకు అనుమతులు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) నుండి పొందాల్సి ఉంటుందని మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ ఛైర్మన్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను కలక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎంసిఎంసి నుండి పొందాలన్నారు. అభ్యర్థులు ప్రీ సర్టిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను ఎంసిఎంసి కమిటీ పరిశీలించి నిర్ణీత గడువులోగా అనుమతులు మంజూరు చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో సోషల్ మీడియా, ఈపేపర్లు, కేబుల్ నెట్‌వర్క్‌తో సహా టీవీ, రేడియో ఛానెల్‌లు, ఆడియో - వీడియో డిస్‌ప్లేలు, సినిమా హాళ్లు, ఇంటర్నెట్ ఆధారిత మీడియా, వెబ్‌సైట్‌ల ద్వారా ప్రసారమయ్యే రాజకీయ ప్రకటనల కోసం ఈ కమిటీ పర్యవేక్షణ చేస్తుందన్నారు. అప్లికేషన్లు రెండు సెట్లుగా సమర్పించాలని, దరఖాస్తు ఫారంతోపాటు పాంప్లెట్, పేపర్ ప్రకటన, ఫ్లెక్స్, సోషల్ మీడియా స్లైడ్‌ల కోసం ప్రింటెడ్ ప్రూఫ్ కాపీ, టివి ప్రకటన, రేడియో ప్రకటన, పబ్లిక్‌గా డిస్‌ప్లే చేసే ప్రకటన, సోషల్ మీడియాలో ప్రసారం చేయదలచిన ప్రకటనలు మొదలగు వీడియోల కోసం వీడియోతో కూడిన పెన్ డ్రైవ్ గానీ, డివిడి (దానిపై దరఖాస్తుదారుని పేరు, చిరునామా రాయాలి) వీడియోలో వినియోగించిన స్క్రిప్టు పేపర్ ప్రింట్, ఒకవేళ వీడియో సాంగ్స్ అయితే దాని తాలూకు సాహిత్యం పేపర్ ప్రింట్, అన్నింటిని దరఖాస్తునకు జత చేసి, రెండు సెట్లుగా అప్లికేషన్లు సమర్పించాలన్నారు.

ఆర్‌విఆర్ జెసికి ఎన్‌పిటిఇఎల్ ఫలితాల్లో 'ఎఎ' రేటింగ్

గ్రేడ్ ధ్రువపత్రాన్ని చూపిస్తున్న కళాశాల సెక్రెటరీ తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్‌పిటిఈఎల్ పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు కనబరిచిన విశేష ప్రతిభకు 12వసారి కళాశాలకు జాతీయ స్థాయిలో ఏఏ రేటింగ్, రెండు ప్రత్యేక అవార్డులు పొందటంతో పాటుగా దేశంలోని అన్ని లోకల్ చాప్టర్స్‌లో తమ కళాశాల అగ్ర స్థానంలో నిలవడం గర్వకారణగా ఉందని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపులో భాగంగా, కళాశాల విద్యార్థులు 85 గోల్డ్, 1,012 ఎలైట్, 439 సిల్వర్ గ్రేడ్‌లను సాధించడంతోపాటు 62 మంది టాపర్ సర్టిఫికెట్లు పొందారన్నారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాల యాజమాన్యం, గుర్తింపు ధృవీకరణ పత్రాన్ని విడుదల చేసి, హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీకి ఎన్‌పిటిఇఎల్ 'ఎఎ' గ్రేడ్

గ్రేడ్ ధ్రువీకరణ పత్రాలను చూపిస్తున్న వీసీ, సిఇఒ తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీకి ఐఐటీ మద్రాస్ విడుదల చేసిన జాతీయస్థాయి స్వయం ఎన్‌పీటీఈల్ ర్యాంకింగ్స్‌లో 'ఏఏ గ్రేడ్' లభించిందని యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ స్వయం ఎన్‌పీటీఈఎల్ విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో జాతీయస్థాయిలో 100లోపు ర్యాంక్ సాధించి 'ఏఏ గ్రేడ్' ను సొంతం చేసుకుందన్నారు. ఎన్‌పీటీఈఎల్ నిర్వహించిన వివిధ రకాల కోర్సులలో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు పాల్గొని 2814 కోర్సు సర్టిఫికెట్లు సాధించారన్నారు. వీటిలో 51 మందికి టాపర్స్, 29 గోల్డ్, 271 సిల్వర్, 978 ఎలైట్, 1536 మంది సాధారణ ఉత్తీర్ణత సర్టిఫికెట్స్ సాధించారని వెల్లడించారు. 2024వ సంవత్సరంలో ఎన్‌పీటీఈఎల్ నిర్వహించిన వివిధ రకాల కోర్సులలో జూలై నుంచి డిసెంబర్ వరకు నిర్వహించిన కోర్సులలో ఉత్తమ ప్రతిభకుగాను విజ్ఞాన్ యూనివర్సిటీకి 'ఏఏ గ్రేడ్' లభించిందన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీ వరుసగా 7వసారి 100లోపు ర్యాంక్ సాధించిందని పేర్కొన్నారు. 'ఏఏ గ్రేడ్' సాధించడానికి కృషి చేసిన టీం సభ్యులను విజ్ఞాన్స్ యూనివర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి వీసీ నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు అభినందించారు.

పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు గెలుపు కోసం విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - పెదనందిపాడు

27న జరగనున్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎలక్షన్స్ లో పోటీ చేస్తున్న, అన్ని ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు ను గెలిపించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని నాగులపాడు లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల సమస్యల మీద నిరంతరం మండలి లోనూ, ప్రజా వేదికలపై తన గళాన్ని వినిపించే లక్ష్మణ రావు కు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మన ప్రాంత సమస్యలను గుంటూరు ఛానల్ పొడిగింపు, నల్లమడ వాగు అభివృద్ధి, ఇతర సమస్యలపై చేస్తున్న ప్రజా పోరాటాలకు లక్ష్మణరావు మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజల మనిషి లక్ష్మణరావు గెలుపుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గారపాటి రమేష్, కొత్త వెంకటశివరావు, తమలపాకుల ఆనందరావు, తమలపాకుల గాబ్రియేల్ తదితరులు పాల్గొన్నారు.

గుండిమెడ ప్రచారంలో డి. వెంకటరెడ్డి తదితరులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ, సోమవారం రాత్రి, ఎంటిఎంసీ పరిధిలోని గుండిమెడ గ్రామంలో ప్రజా సంఘాల నాయకులు విస్తత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిఐటియు తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లెకృష్ణ, నల్లపు కిషోర్ బాబు కెవిపిఎస్ నాయకులు నాగ పోగు విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత పట్ల అవగాహన అవసరం : ఎస్ఐ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ ఎక్స్టెన్షన్ యాక్టివిటీస్ (సీఈఏ) ఆధ్వర్యంలో సోమవారం ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం బ్రిడ్జి వద్ద వాహనదారులకు రోడ్డు భద్రత పట్ల తాడేపల్లి ట్రాఫిక్ ఎస్సై నారాయణ అవగాహన కల్పించారు. సరైన అవగాహన లేకపోతే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని సీటు బెలు, హెల్మెట్లు ధరించి వారి ప్రాణాలను రక్షించుకోవాలని తెలిపారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో పాటు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలి అన్నారు. కార్యక్రమంలో వర్శిటీ ఇంచార్జ్ వైస్ చాన్సలర్ డాక్టర్ కె.రాజ శేఖరరావు, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కే. ఆర్.ఎస్. ప్రసాద్, అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీధర్, సిఈఏ. కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సెక్యూరిటీ సిబ్బంది, సిఇఎ ప్రొఫెసర్ ఇంచార్జ్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, సిఈఏ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉత్తమ ఫ్రీడం ఫైట్ డాక్యుమెంట్‌గా వీరస్థలి తెనాలి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి సిగ్నేచర్స్ సిరీస్ పేరుతో తెనాలి చరిత్రను దశ్య రూపంగా చిత్రీకరించబోతున్నట్లు దర్శకులు కనపర్తి రత్నాకర్ అన్నారు. తెనాలి చరిత్ర ఆధారంగా రూపొందించిన చిత్రం వీరస్థలి తెనాలి ఉత్తమ డాక్యుమెంటరీగా ఎంపికయ్యింది. ఫిబ్రవరి 9న హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ ఆడిటోరియంలో నిర్వహించిన అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ లో చిత్ర దర్శకుడు రత్నాకర్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి అంబటి శ్యామ్ సాగర్ ఆధ్వర్యంలో సోమవారం అభినందన సభ నిర్వహించారు. స్థానిక టాలెంట్ ఎక్స్ప్రెస్ కార్యాలయం వేదికగా నిర్వహించిన సభకు పట్టణ రంగస్థల కళాకారులు సంఘం తెనాలి వర్కింగ్ ప్రెసిడెంట్ గరికపాటి సుబ్బారావు, సహజ కవి డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గున్నారు. అనంతరం వీరస్థలి తెనాలి చిత్ర దర్శకులు కనపర్తి రత్నాకర్ ను, నటీనటులను ఫెడరేషన్ తెనాలి నాయకులు పుట్టా పున్నయ్య, ఎస్ఎస్ జహీర్ లు సన్మానించారు. అనంతరం రత్నాకర్ మాట్లాడుతూ తెనాలి సిగ్నేచర్ సిరీస్ పేరుతో తెనాలి చరిత్రను త్వరలో దశ్య రూపకాలుగా చిత్రీకరించబోతున్నట్లు ప్రకటించారు. తెనాలి స్వాతంత్ర పోరాటాలను మూల కథగా ఎంచుకుని అయినాల మల్లేశ్వరరావు అందించిన కథను దశ్యరూపంగా మలిచినట్లు తెలిపారు. మోర్ద్ ఫౌండేషన్, సౌమిత్ మీడియా ప్రజెంట్స్ సంయుక్త సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్ 2025లో తెనాలి చరిత్ర ఆధారంగా రూపొందించిన వీరస్థలి తెనాలి చిత్రం ఉత్తమ ఫ్రీడం ఫైట్ డాక్యుమెంటరీగా ఎంపికై, మిస్ తెలంగాణ ప్రియాంక చేతులమీదుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.

తెలుగు రైతు నాయకులు శ్రీనివాసరావుకు సతీవియోగం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన తెలుగు రైతు తాడేపల్లి మండల కార్యదర్శి శేషం శెట్టి శ్రీనివాసరావు సతీమణి నాగమల్లేశ్వరి (55) సోమవారం ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమె కొంతకాలంగా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ తో బాధపడుతుంది. ఆమె మతి వార్త తెలుసుకున్న తెలుగుదేశం తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, వైఎస్ఆర్సిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా నాగయ్య, సిపిఎం కుంచనపల్లి గ్రామ శాఖ కార్యదర్శి అమ్మిశెట్టి రంగారావు, జనసేన పార్టీ విజయవాడ నాయకులు అమ్మిశెట్టి వాసు, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు మేకల రాజా, జనసేన నాయకులు కొవ్వూరి సురేష్, పసుపులేటి వాసు, వైఎస్ఆర్సిపి గ్రామ అధ్యక్షులు మిరియాల రాంబాబు, నాయకులు కమ్మిశెట్టి శివ నాగేశ్వరరావు తదితరులు ఆమె భౌతికయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో ఉన్నారు .

పారిశ్రామికాభివృద్ధిలో కీలకంగా లెదర్ పార్కు

- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు
- పార్కు భూమి చదును పనుల పరిశీలన

ప్రజాశక్తి - వినుకొండ

పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా వినుకొండలో ఏర్పాటు కాబోతున్న లెదర్ పార్కు ఈ ప్రాంతానికి ఎంతో మేలు చేయనుందని చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మల్టీ నేషనల్ కంపెనీలతో కొలువుదీరనున్న లెదర్ పార్క్.. ఇక్కడి పారిశ్రామిక ప్రగతిలో కీలకంగా మారనుందన్నారు. వినుకొండ మండలం వెంకుపాలెం వద్ద లెదర్ పార్కు ఏర్పాటు కాబోతుందని తెలిపారు. సోమవారం ఇందుకు సంబంధించి కేటాయించిన భూములను ఆయన పరిశీలించారు. వెంకుపాలెం వద్ద సర్వే నంబరు 1లో కేటాయించిన 98.20 ఎకరాల రెవెన్యూ పోరంబోకు భూములను మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలసి చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సందర్శించారు. యంత్రాలతో ముమ్మరంగా సాగుతున్న భూముల చదును పనుల్ని పర్యవేక్షించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. లెదర్ పార్క్‌లో రీబాక్, పుమా, నైక్ వంటి పలు దిగ్గజ సంస్థలు తమ పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నాయన్నారు. ఈ పార్కు నిర్మాణం ద్వారా 20 వేల నుంచి 30 వేలమంది చర్మకారులకు ఉపాధి

పనులపై సూచనలిస్తున్న జీవీ

లభించనుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, తాను ఎంతోకాలంగా ఈ పార్క్ కోసం చేసిన ప్రయత్నాలు ఫలించడం ఆనందంగా ఉందన్నారు. చర్మకార వత్తిదారుల ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎప్పటి నుంచో ఈ పార్క్ ఏర్పాటు చేయాలన్న ప్రయత్నాలు ఉన్నా మధ్యలో వైసీపీ ప్రభుత్వంలో కనీసం పట్టించుకోలేదన్నారు. లెదర్ పార్క్ వస్తే ఆ వృత్తిలోని యువతకు ఆధునిక, సాంకేతిక శిక్షణ ఇచ్చి నైపుణ్యాలు పెంచే అవకాశం ఉన్నా.. గత ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ ఆ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించడం, కేంద్రంతో సమన్వయం, సహకారంతో ఇలా లెదర్ పార్క్ స్వప్నం సాకారం అవుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

వినుకొండలో అగ్నిమాపక కేంద్రం అవశ్యం

- హోంమంత్రికి వినతి

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండకు అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేసి, త్వరితగతిన ఏర్పాటు చేయాలని హోంమంత్రి వంగలపూడి అనితకు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. అవసరమైన స్థలం కూడా సిద్ధంగా ఉందని, కావాల్సిన ఏర్పాట్లను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని చెప్పారు. హోంశాఖ తరపున త్వరితగతిన అనుమతులు ఇప్పించాలని కోరారు. సోమవారం శ్రీశైలం వెళ్తూ మార్గమధ్యంలో వినుకొండలో హోంమంత్రి ఆగారు. ఈ సందర్భంగా జీవీ స్వగృహంలో అల్పాహారం స్వీకరించారు. అనంతరం అగ్నిమాపక కేంద్రం కోసం జీవీ వినతిపత్రం అందజేశారు. పరిశీలించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. వినుకొండలో పోలీసులకు కల్పించాల్సిన మౌలిక వసతులు, ఇతర ముఖ్యమైన అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ ఉత్సవంగా సేవాలాల్ జయంతి నిర్వహించాలి'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాష్ట్ర ప్రభుత్వం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికి రూ.50 లక్షలు కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బి.శ్రీను నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎన్నార్టీ సెంటర్ లో ఉన్న సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వాల్మీకి మహర్షి, కనక దాసు, వడ్డే ఓబన్న జయంతిలను ప్రభుత్వం అధికారికంగా అన్ని జిల్లాల్లోనూ నిర్వహించిందని గుర్తు చేశారు. అదే మాదిరి ఈ నెల 15న సంత్ సేవలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. సుగాలి ప్రజల ఆరాధ్య దైవం సంత్ సేవ లాల్ మహారాజ్ జయంతిని రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు హర్యానా, గుజరాత్, రాజస్థాన్ లాంటి ప్రాంతాల్లో ఘనంగా జరుపుకొంటారన్నారు. సుగాలి ప్రజల మనో భావాలు దెబ్బ తినకుండా అన్ని జిల్లాల్లో ఇందుకోసం ప్రణాళికలు రూపొందించాలన్నారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములైన ఎస్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు ప్రత్యేక కృషి చేయాలని కోరారు.

పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పసుమర్రు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని జనసేన పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ సోమవారం పరిశీలించారు. ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థుల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు నమ్మకంతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని, అన్ని విషయాలలో వారికి సంతృప్తికర పరిపాలనను అందిస్తున్నామని చెప్పారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మండల నేని చరణ్ తేజ, పఠాన్ ఖాదర్ బాషా, షేక్ మునీర్ హస్సన్, రాజేష్ నాయక్, అయ్యప్ప స్వామి, వెంకటప్పయ్య పాల్గొన్నారు.

12న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

ప్రజాశక్తి - మాచర్ల

వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో ఈ నెల 12న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు భవనాసి రవితేజ, బత్తుల వీరబ్రహ్మం తెలిపారు. పట్టణంలోని రామప్ప దేవాలయంలో నిర్వహించే శిబిరంలో కాళ్ల నొప్పులు, ఒళ్లు నొప్పులు, తెల్ల మచ్చలు, మధుమేహం, పక్షవాతం, బిపి తదితర సమస్యలకు డాక్టర్ సుధాకర్ పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేస్తారని చెప్పారు. వైద్యశిబిరానికి వాసవి క్లబ్ జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, కోశాధికారి బచ్చు రాజ్ కుమార్, మేడం నాగేశ్వరావు, తిరివీధి వెంకట నాగేశ్వరావు, రీజియన్ సెక్రెటరీ చుండూరు సత్యనారాయణ సహకరిస్తున్నట్లు తెలిపారు.

ప్రజలందరికీ క్రీస్తు దీవెనలు : జూలకంటి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రజలందరికీ ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆకాంక్షించారు. మాచర్ల మండలం విజయపురిసౌత్ లోని గ్లోరి ఆఫ్ క్రైస్ట్ చర్చిలో 40 దినాల ఉపవాస ప్రార్ధనలు ముగింపు సందర్భంగా సోమవారం నిర్వహించిన పరిశుద్ధాత్మక వేడుకకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 40 రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, నేరేటి వీరాస్వామి యాదవ్, విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, జి.శ్రీను, శెరెడ్డి గోపిరెడ్డి, బసిరెడ్డి అప్పలరాజు, ఎరిపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అవగాహనతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయగలమని జాతీయ భద్రతా డేటా బేస్ సంస్థ చీఫ్ కౌన్సిలర్ కె.ప్రదీప్ కుమార్ తెలిపారు. నరసరావుపేట మండల పరిధిలోని కేసానుపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నాగమల్లేశ్వరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రదీప్ కుమార్ మాట్లాడారు. సైబర్ మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మొబైల్‌లో యాప్‌లు డౌన్ లోడ్ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సైబర్ క్రైమ్ బాధితులు టోల్ ఫ్రీ నంబర్ '1930'కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నిపుణులు

చెప్పారు. కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ మస్తాన్ షరీఫ్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కరీం మోహిద్దీన్ మాట్లాడుతూ సమాజంలో జరిగే సైబర్ నేరాలు, ఆర్థిక మోసాల బారిన పడకుండా విద్యార్థులు సంపూర్ణ అవాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ పి.ఓ హెచ్.గంగాధరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ

ప్రజాశక్తి-కారంపూడి

మండలం పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారులు సీహెచ్ డాక్టర్ రమ్య, మౌనిక మాట్లాడుతూ.. పిల్లలు, కిశోరీ బాలల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పౌష్టికాహారలోపం, రక్తహీనత బారిన పడి, నీరసంగా మారుతారని చెప్పారు. అల్బెండజోల్ మాత్ర ద్వారా నులిపురుగుల సంక్రమణ సులభంగా అరికట్టవచ్చని తెలిపారు. మండలంలో 8,126 మందికి నులిపురుగుల నివారణ మాత్రలు వేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, ఎంపీడీఓ గంట శ్రీనివాస్ రెడ్డి, నాయక్, ఎంఈఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా : రొంపిచర్ల మండలం వి.రెడ్డిపాలెం ఏపీ మోడల్ స్కూల్‌లో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ రేవతి భాయ్ పాల్గొని బాలికలకు ఆల్బెండాజోల్ మాత్రలు వేశారు. నులి పురుగుల వల్ల కలిగే అనర్థాలను వివరించారు.

అంతర పంటలతో చీడ, పీడల నివారణ

ప్రజాశక్తి-ఈపూరు

ప్రకృతి వ్యవసాయ విధానంలో మిరపలో అంతర పంటలు సాగు చేయడం ద్వారా చీడపీడలను నివారించవచ్చని ప్రకృతి వ్యవసాయ జిల్లా శిక్షకులు సైదయ్య అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో మహిళా రైతులు నాశన మహాలక్ష్మి పద్మావతి సాగు చేసిన మిరప పొలాలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిరపలో అంతర పంటలుగా ఉల్లి, ముల్లంగి, కొత్తిమీర, బంతి వేయడం ద్వారా వాటి నుంచి వచ్చే ఘాటైన వాసనకు నల్ల తామర పురుగు ఉద్ధృతి తగ్గుతుందన్నారు. మిరప పంట చుట్టూ రక్షణ పంటగా మొక్కజొన్న వేయడం ద్వారా మిత్ర పురుగుల తాకిడి పెరిగి పంటను ఆశించే పేను బంక, ఎర్రనల్లి, తెల్ల దోమ, పచ్చ దోమ ఉద్ధృతి

తగ్గుతుందన్నారు. అంతర పంటల సాగు చేయడం ద్వారా భూమిలో వివిధ రకాల వేరు వ్యవస్థలు వృద్ధి చెంది సూక్ష్మజీవులకు ఆవాసమై భూమి సారవంతం అవుతుందన్నారు. ప్రకతి వ్యవసాయ విధానంలో రైతులే తమ పంటకు కావలసిన ఎరువులను తయారు చేసుకోవచ్చని, ఫలితంగా పెట్టుబడి ఖర్చు తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ తిరుపతిరావు, భాస్కరరావు, ప్రకాష్ రావు, యూనిట్ ఇన్చార్జి ఆంజనేయులు పాల్గొన్నారు.

విలీనం అనంతరం అభివృద్ధిపై దృష్టి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

విజయపురి సౌత్ ప్రజల చిరకాల వాంఛ అయిన పంచాయతీ కల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీర్చిందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం విజయపురి సౌత్‌లో ఆ ప్రాంత ప్రజలు పలువురు ఎమ్మెల్యే జూలకంటిని కలిసి అభివృద్ధి పనుల కోసం చర్చించారు. దీనికి స్పందించిన ఆయన.. పంచాయతీలో విలీన ప్రక్రియ అనంతరం ప్రభుత్వానికి భూములు స్వాధీనమైన తరువాత, ఎంత మేర మిగులు భూములు ఉన్నాయో విధానపరంగా చర్చించాల్సి ఉంటుందన్నారు. మిగులు భూములు పేదల నివాసాల నిర్మాణానికి ఎంత మేర ఇవ్వగలుగుతాం, నిర్మాణాలకు విధానపరమైన అనుమతులు ఇస్తారా, లేదా? అనే అంశాలను చర్చించాల్సి ఉంటుందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దష్టి సారిస్తానని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, నేరేటి వీరస్వామి, బొల్లా వెంకటేశ్వర్ల చౌదరి, శెరెడ్డి గోపిరెడ్డి, డాక్టర్ బసివిరెడ్డి, అప్పలరాజు, సత్తిబాబు, ధనుంజయరావు, చంద్రశేఖర్, ఊరే మార్క్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో 12 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని తిరుమల ఇంజినీరింగ్ కళాశాలలో పాండిచ్చేరికి చెందిన లుమిన డేటా మ్యాటిక్స్ కంపెనీ ఈ నెల 7న నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాల విద్యార్థులు 12 మంది రూ.3.50 లక్షల వేతనంతో ఉద్యోగాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవీ నారాయణ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రాంగణ ఎంపికల్లో 300 మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా.. కంపెనీ ప్రతినిధులు వివిధ దశల అనంతరం 12 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో విద్యార్థులను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు. కళాశాల చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, సెక్రటరీ రావెల సత్యనారాయణ తదితరులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఎంపికైన విద్యార్థులతో కళాశాల ప్రతినిధులు

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

నులిపురుగుల నివారణకు టాబ్లెట్లు వేస్తున్న అధికారి

ప్రజాశక్తి చేబ్రోలు

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్ల పంపిణీ కార్యక్రమం సోమవారం పాఠశాలలో నిర్వహిం చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేజండ్ల నారాకోడూరులో , జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా పాఠశాల్లో చదువుతున్న 1243 మంది విద్యార్థులు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ని అందించడం జరిగింది . వేజండ్ల పాఠశాలలోలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ, ఈ.అన్నపూర్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు ఆహారం తీసుకునే ముందు మరియు భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని విద్యార్థులకు చెప్పారు. రోడ్లపై దుమ్ము , ధోళికి అమ్ముతున్న ఆహార పదార్థాలు తినడం ద్వారా పిల్లలకు కడుపులో నులి పురుగులు పేరిగి హాని చేస్తాయని అన్నారు. వైద్య అధికారులు డాక్టర్ కె బాబురావు , డాక్టర్ శైలజ ,డా. కె రక్షిత్ శార్దూల్ ,మండల విద్యాశాఖ అధికారి రాయల సుబ్బారావు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు టాబ్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌హెచ్ఓ, హెల్త్ సూపర్వైజర్స్, ఏఎంఎంలు, ఆశాలు, వైద్య సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు ఎమ్ ఏడుకొండలు ఉపాధ్యాయులు సిహెచ్ నాగేశ్వరావు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థికి మాత్రను వేస్తున్న మలేరియా అధికారి

తెనాలి: తెనాలి పట్టణంలోని వివిధ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జరుగుతున్న నులి పురుగుల నివారణ కార్యక్రమం నిర్వహణను సోమ వారం జిల్లా మలేరియా అధికారి టి మురళీకృష్ణ సుబ్బరాయణం పర్యవేక్షించారు. నులిపురుగుల నివారణ మాత్ర లను విద్యార్థులకు ఉపయోగించే తీరును ఆయన వివరిం చారు. కొత్తపేటలోని రావిసాంబయ్య బాలుర ఉన్నత పాఠ శాల, బోసు రోడ్డులోని శ్రీదేవి హై స్కూల్, మారీసి పేట లోని ఎన్సిఆర్ఎం హైస్కూల్ , పినపాడులోని మునిసిపల్ అప్పర్ ప్రైమరీ స్కూల్ పట్టణ ఆరోగ్య కేంద్రాలలో కార్య క్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తెనాలి మలేరియా సహాయ అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నిలుపురుగుల మాత్రలు వేస్తున్న కమిషనర్

ఆరోగ్యకరమైన సమాజం అందరి బాధ్యత

ప్రజాశక్తి తెనాలి

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని కమిషనర్ బి.శేషన్న సోమవారం ప్రారంభించారు. స్థానిక 22వ వార్డులోని ఎన్సిఆర్ఎం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆయన నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు 40 వార్డులలోని అంగన్వాడీ కేంద్రాలలోనూ నులిపురుగుల మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. గైర్హాజరైన విద్యార్థులకు ఈనెల 17న ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అన్నపూర్ణ, ఎంహెచ్ఓ డాక్టర్ కె హెలెన్ నిర్మల, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు టాబ్లెట్లు వేస్తున్న ఎంపీడీవో

పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు

ప్రజాశక్తి దుగ్గిరాల

మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్బెండజోల్ టాబ్లెట్లను వేశారు. స్థానిక బాలికల హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.శ్రీనివాస రావు ఎంఈఓ కే శ్రీనివాసరావు హెచ్ఎం శోభదేవి డాక్టర్ ఇజాస్ అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.

మంచికలపూడిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించండి

ప్రజాశక్తి దుగ్గిరాల

ఈనెల 27వ తేదీన జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు ఆదివారం రాత్రి మండలంలోని మంచికలపడి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్టాలిన్, బ్రహ్మేశ్వరరావు ఏ.పాములు, ఏసుపాదం పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సాంబశివరావు

శ్రీకాశి అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ అన్నదానం

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ కాశి అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల అమావాస్య తర్వాత జరిగే అన్నదాన కార్యక్రమం సోమవారం జరిగింది. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనెల 3వేల మందికి అన్నదానం చేశామన్నారు. కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు పుప్పాల కోటేశ్వరరావు, ట్రస్ట్ ప్రతినిధులు నంగళం ప్రసాద్, కటారి విష్ణుమూర్తి, జూట్రు ఏడుకొండలు, దుంపల సోములు, కగ్గా శ్రీనివాసరావు, గండికోట అచ్చయ్య, జి మురహరిరావు, ఆర్ వెంకటేశ్వరరావు, డోగిపర్తి శ్రీహరిరావు, గుండారామాంజనేయులు, పెరుమాళ్ళు సుబ్రహ్మణ్యం, శివరాం బాబాజీ, రెడ్డి వీర రాఘవులు, పంచల శివన్నారాయణ, నంద్యాల గోపాలకష్ణ పాల్గొన్నారు.

డొక్కా మణిక్యవరప్రసాద్‌పై వైసీపీ నేతల వ్యాఖ్యలు ఖండించిన విజయబాస్కర్

ప్రజాశక్తి మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి డొక్కా మణిక్యవం ప్రసాద్ పై వైసీపీ దళిత నేతలు చేసిన వ్యాఖ్యలపై సోమవారం మంగళగిరిలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీడీపీ మంగళగిరి దళిత సంఘం నేత కట్టేపోగు విజయభాస్కర్ తీవ్రంగా ఖండించారు. వైసీపీ నేతలు మందపాటి శేషగిరిరావు, కొమ్మూరు కనకారావులు కేవలం వైఎస్ జగన్ వద్ద మెప్పు కోసం వారి ప్రయత్నం చేయటం వలన యావత్ మాదిగలను వారి ఉనికిని దూరం చేయవద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఖచ్చితంగా సమాధానం చెప్పేందుకు అందరం మాదిగల ఐక్యతకు కలిసి రావాలని, ఎవరైతే విమర్శలు చేశారో వారికి ఖచ్చితంగా తగిన రీతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. జగన్ దగ్గర బానిసలుగా కాకుండా చంద్రబాబు నాయుడు ఇచ్చే గౌరవాన్ని మర్యాదను తీసుకోవాలని ఈ సందర్భంగా ఉదయబాస్కర్ అన్నారు.

నాగులపాడులో పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

గోపుర కలశం భక్తులకు చూపిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ప్రజాశక్తి,పెదనందిపాడు: మండలంలోని నాగులపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ శంగేరి శారదా పీఠ పాలిత స్వయంభు శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి విగ్ర హ ప్రతిష్ట కుంభాభిషేక కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో శంగేరి శారద పిఠ వేద పండితులు, కమిటీ సభ్యులు గొల్లపూడి సాంబ శివరావు, నంగినేని సింగారావు, కాపు సుబ్బారావు, కన్నెగంటి చలమయ్య, పాడిబండ్ల సుబ్బారావు, బండి కామేశ్వరరావు గ్రామపెద్దలు కొమ్మినేనినాగేశ్వరరావు, గొల్లపూడి శ్రీను పాల్గొన్నారు.

అల్బెండాజోల్ మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి ఇందిరానగర్ యూపీహెచ్సీ పరిధిలోని వీవర్స్ కాలనీ నగరపాలక సంస్థ హైస్కూల్లో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు అల్బెండ జోల్ టాబ్లెట్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా చైల్డ్ హెల్త్ అండ్ ఇమ్యూనిజేషన్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కె.అర్జున రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ రెండు నుంచి 19 సంవత్సరాలు పిల్లలకు మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చాక్లెట్ మాదిరిగా మాత్రలు నమిలి తినవచ్చన్నారు. రెండు సంవత్సరాలలోపు పిల్లలకు సగం ట్యాబ్లెట్ పొడి చేసి ఇవ్వాలన్నారు. ఫలితంగా పిల్లల పొట్టలోని నులి పురుగులు చనిపోయి, రక్తహీనత నివారించవచ్చన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు ఇంటి వద్ద పిల్లలకు కూడా మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మాత్రలు తీసుకోనని పిల్లలకు రెండో విడతలో 17వ తేదీన పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అడిషనల్

విద్యార్థులకు ఆల్బుజండోల్ టాబ్లెట్లను పంపిణీ చేస్తున్న జెడి

కమిషనర్ శకుంతల మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో 55 వేల మంది విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. హెల్త్‌సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ.అనూష మాట్లాడుతూ నులిపురుగుల వల న పిల్లలలో రక్తహీనత, ఎదుగుదల లేకపోవడం, రోగనిరోధక శక్తి తగ్గుట, చురుకుదనం లేకపోవడం ఉంటాయని, వాటిని నిర్మూలించడానికి అల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఉజ్మా ఫర్హాన, హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల పాడు గ్రామంలో వారధి ప్రోగ్రాం

ప్రజాశక్తి ఫిరంగిపురం

గుంటూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక మండలంలోని ఎర్రగుంట్లపాడు గ్రామంలో సోమవారం రాత్రి వారధి కార్యక్రమం జరిగింది సీఐ బిరవీంద్రబాబు మాట్లాడుతూ తల్లి దండ్రులు తమ పిల్లలు మంచి మార్గంలో నడిచేలా చూడాలని గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి యువత స్టూడెంట్స్ డ్రగ్స్ బారిన పడకుండా చూడాలని సైబర్ నేరాల గురించి అపరిచే వ్యక్తుల ఫోన్ కాల్స్ గురించి ఏటీఎం నేరాలు గురించి వివరించారు.

దీక్షల్లో కూర్చున్న కార్మికులు

69వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి–తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు న్యాయంగా రావాల్సిన బకాయిల కోసం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 69 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో కే హగ్గయ్య, ఎం శివకుమారి, ఎం శారమ్మ, ఎస్ కే ఇమాంబి, ఎం ప్రసాద్ కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 200 కోట్ల రూపాయలు విలువచేసే సిమెంట్ ఫ్యాక్టరీ భూముల్లో కార్మికులకు న్యాయంగా రావాల్సిన వాటా వచ్చే విధంగా ప్రభుత్వం కృషి కొనసాగించాలని డిమాండ్ చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదలు ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులుగా ఉన్న సంగతిని ముఖ్యమంత్రి, మంత్రులు గుర్తిరిగి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్.ఇస్రాయెల్, ఎన్ సుబ్బారావు, వై యెహెూషు, ఎస్ కే భాష, ఎస్కే కాశీం, వి లక్ష్మి, డి రమణ, టి దుర్గా భవాని, వై రమాదేవి, సాంబయ్య పాల్గొన్నారు.

గణతంత్ర పరేడ్‌కు హాజరైన కెఎల్‌యు విద్యార్థినులకు అభినందనలు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

జనవరి 26న డిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని పరేడ్ నిర్వహించిన కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీకి చెందిన ఎన్‌సిసి విద్యార్థినులను వర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, విద్యార్థి సంక్షేమ విభాగ ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా ఇంచార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు మాట్లాడుతూ తమ వర్సిటీలో ఉన్న ఎన్ సిసి 22 ఆంధ్రా బెటాలియన్‌కు చెందిన ఆర్.మాన్యశ్రీ తమ వర్శిటీలో బిటెక్ కంప్యూటర్ సైన్స్ హానర్స్ తృతీయ సంవత్సరం చదువుతుండగా, 10ఆంధ్రా బెటాలియన్‌కు చెందిన అప్పికట్ల దీప్తి కూడా బిటెక్ కంప్యూటర్ సైన్స్ హానర్స్ తృతీయ సంవత్సరం చదువుతున్నట్లు తెలిపారు. అప్పికట్ల దీప్తి డిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవం పరేడ్ అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమక్షంలో వీణవాయించి రాష్ట్రపతి ప్రసంశలు పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో వర్శిటీఇంచార్జి వైస్‌ఛాన్సలర్ కె.రాజశేఖరరావు, ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎవి ఎస్. ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కే.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, 10ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సిసి లెఫ్టినెంట్ పావనిపాల్గొన్నారు.

దిగ్విజయీభవ

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి ఈనెల 27న జరిగే ఎన్నికలకు సంబంధించి ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్(పిడిఎఫ్) తరపున పోటీ చేస్తున్న ప్రస్తుత ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు సోమవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. నియోజకవర్గ పరిధిలోని ఆరు జిల్లాల నుండి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, వివిధ ప్రజా సంఘాల తరపున ప్రజలు వేలాది మంది హాజరయ్యారు. స్థానిక వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో జరిగిన సభలో కెఎస్ లక్ష్మణరావును బలపరుస్తున్న దాదాపు 70 ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని కెఎస్ గెలుపుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పిడిఎఫ్ మాజీ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం, ప్రస్తుత ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వరరావు, బి.గోపిమూర్తి, అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్సీ బి.నాగేశ్వరరావు, వివిధ సంఘాల నాయకులు మాట్లాడారు.

అనంతరం భారీ ర్యాలీతో కలెక్టరేట్‌కు చేరుకొని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ సమర్పించారు. సభ అనంతరం వేలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయుల, ప్రజాసంఘాల కార్యకర్తలు జెండాలు చేతబూని కలెక్టరేట్ వరకూ భారీ ర్యాలీ చేశారు. డప్పుల దరువులు, కార్యకర్తల నృత్యాలు, బాణసంచాతో ర్యాలీ ఆసాంతం ఉత్సాహంగా సాగింది. కెఎస్‌ను గెలిపించాలని కార్యకర్తల నినాదాలతో హోరెత్తింది. నామినేషన్ సందర్భంగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఇతర ప్రజా సంఘాల నాయకులు మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిబాపూలే, పొట్టిశ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

మాట్లాడుతున్న బాలసుబ్రహ్మణ్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోపిమూర్తి, మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వరావు

నామినేషన్‌కు దరావతు కోసం నగదు ఇస్తున్న అంగన్వాడీలు

మాట్లాడుతున్న ఎన్.వెంకటేశ్వర్లు, వి.లక్ష్మణరెడ్డి

మాట్లాడుతున్న ఐ.వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న సుబ్బరావమ్మ, ధనలక్ష్మి

కరపత్రం ఆవిష్కరణ

మాట్లాడుతున్న నర్రా శ్రీనివాసరావు, డాక్టర్ వసుంధర

ప్రజానాట్య మండలి, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ శ్రేణుల నృత్యం